శ్రీ శిరిడి సాయినాథ

# సందేశామృతం

మొదటి భాగం



నల్లా సాయిరెడ్డి

శ్రీ సాయినాథ

# శ్రీ శిరిడి సాయినాథ

# సందేశామృతము

శ్రీ శిరిడి సాయి సచ్చరిత్ర అనుసరణలో బాబా ఆశిస్సులతో...



## మొదటి భాగం

శ్రీ సాయినాథ నమామి సద్గురుమ్ మీ చరితం మాకు శుభమును కూర్చును.

నల్లా సాయి రెడ్డి

# శ్రీ శిరిడి సాయినాధ ఏకాదశ సూత్రాలు

1) శిరిడి ప్రవేశమే సర్వదు:ఖ పరిహారము
2) ఆర్తులైననేమి,నిరుపేదలైననేమి ద్వారకామాయి ప్రవేశమోనరించి నంతనే సుఖ శాంతులను పొందగలరు.
3) ఈ భౌతిక దేహానంతరము నేను అప్రమత్తుడనే.
4) నా భక్తులకు రక్షణ నా సమాధినుండియే వెలువడును.
5) నా సమాధినుండియే నా మానుష్య శరీరము మాట్లాడును.
6) నన్నాశ్రయించిన వారిని శరణు జొచ్చిన వారిని రక్షించుటయే నా కర్తవ్యం
7) నా యందెవరికి దృష్టియో వారియందే నా కటాక్షము
8) మీ భారములను నా పైబడవేయుడు,నేను మోసెదను.
9) నా సహాయమును గానీ,సూచనలను గానీ కోరిన తక్షణమే ఒసంగువాడను.
10) నా భక్తుల ఇంట " లేమి "అను శబ్ధము పొడసూపదు.
11) నా సమాధి నుండియే సర్వ కార్యములు నిర్వహింతును.

॥ ఓం శ్రీ సాయిరామ్ ॥

**ఏ ప్రదేశాల్లో పుట్టిన పిల్లకాలువలు నదులకు,నదులన్నీ కలిసి సముద్రంలో కలసినట్లు...సకల మతధర్మాలు బాబా మనకు జీవితంగా అందించారు.ఎందుకంటే బాబా బోధనల గురువు కాదు చేతలగురువు.**

**"బాబా చెప్పని ధర్మం సృష్టిలోలేదు,**

**ఎందుకంటే సృష్టికర్తకు అందని ధర్మం**

**ఉంటుందా..?"**

# శ్రీశిరిడి సాయినాధుని ఆశిస్సులతో...



శ్రీ సచ్చితానంద సద్గురు సాయినాధమహారాజ్ కి జై.. సకల విశ్వమును సృష్టించు బ్రహ్మావు నీవే...తల్లి వలె పోషించుచూ,తండ్రివలె రక్షించుకొనువాడవు నీవే... లయకారకుడైన శివుడవు నీవే...మా మనసులను నిర్మలముగా చేయు మంద్రపవనమూ నీవే,మా పాపములను కాల్చివేయు అగ్నియూ నీవె..మా భారమును మోయు భూదేవి నువ్వే...ప్రళయకాలమున కాలరుద్రుడవునీవె...పంచభూతములు,గ్రహగోళాధులు,వాటి ఆదిపత్యము చేయు సృష్టివి నీవె..నీవుగాక ఇంకేది గలదు...కృతి కర్తవు నీవె,కృతి భర్తవునీవె..నీకంటూ అంకితములీయ నేను ఎవ్వడను..?నీ పాదదాసుడను.నీ సన్నిధి నుండి పక్కమార్గములు పట్టనివ్వక కావుమనీ,ప్రార్ధిస్తూ...నిమిత్తమాతృడనై ..సెలవు.

సాయిపాదరేణువు

నల్లా సాయిరెడ్డి

శ్రీ సాయినాథ నమామి సద్గురుమ్

# మొదటి అధ్యాయము ప్రారంభం

## హేమాద్‌పంత్‌కు సద్గురు దర్శణం

“నాకు నా జీవితంలో ఏ క్షణం అనుభవించని మానసిక ప్రశాంతతను చెవి చూసిన క్షణాన్ని మరువను..లోకంలో నిండి ఉన్న ఆనందమంతా నా మనసులో నింపిన భావన..ముఖప్రక్షాళనం చేయుచున్న బాబా రూపం నన్ను ఆకర్షించే దివ్య మనోహర రూపం నా మనస్సును కట్టివేసి ఆత్మీయ బంధమేదో అల్లుకొన్నది.నేలపై గోనెగుడ్డను పరచి చేటలో గోధుమలను నింపకొచ్చి,కఫినీ చేతులు పైకి మడచి,పిడికెడు పిడికెడుగా గోధుమలు పోస్తూ విసరసాగిరి.వారు భిక్షాటనము చేత జీవించు వారు..అయినా వారికి గోధుమపిండి చేత అవసరం ఏముంది..?అయినా వారికి పిండిని నిల్వచేయాల్సిన అవసరం ఏముంది”అనుకొని మనస్సున అనుకున్నాను గానీ..ప్రశ్నించుటకు ఏ మాత్రం  ధైర్యం చాలలేదు.



ఇంతలో గ్రామంలో ప్రజలకు ఈ చర్య తెలసి వింతను చూడడానికి వచ్చి చేరినా ఎవ్వరూ బాబా చర్యను చూచుటే గానీ అవసరమును ప్రశ్నించ ధైర్యం చేయలేదు.అంతలో నలుగురు స్త్రీలు చొరవచూపి మసీదు మెట్లెక్కి బాబాను పక్కకు జరిపి వారే విసరడం ప్రారంభించి,బాబా లీలలను పాడుచూ స్త్రీలు తమలో తాము ఇల్లు పిల్లలు లేని,పోషించవలసిన వారు ఎవ్వరు లేరు

కనుక బాబా ఆ పిండిని తమకే ఇచ్చివేయుటకే అని తలచి నాలుగు భాగాలుగా పంచుకొని,విసురుట ముగించి ,ఒక్కో భాగామును మూట కట్టుకొని ఇల్లకు తీసుకువెళుటకు సిద్దమయ్యారు.అంతవరకు పసిపిల్లల పాలబుగ్గలలో విరసిన చిరునవ్వుల బాబా కోపోద్రిక్తుడై లేచి వారిని తిట్టసాగెను.

“ఓ వనితలారా...!మీకు మతిచెడినదా ఏమి?ఎవరబ్బ సొమ్మని లూటి చేయుచున్నరు.ఏమివ్వుచున్నారనీ పిండితీసుకొని వెళ్తున్నారు.అయినా ఇలా చేయండి...ఈ పిండిని గ్రామ సరిహద్దులయందు చల్లండి”అది విని ఆ వనితలు ఆశ్చర్యపడి గుసగుసలాడుచూ ఊరి సరిహద్దుల వద్ద బాబా ఆజ్ఞానుసారం చల్లుచుండిరి. ఇదంతా చూచి నా మనసున మరింత కుతుహలము పెరిగి,బాబా ఆజ్ఞ అర్ధమును,శిరిడి ప్రజల చర్యను ప్రశ్నించ “అమ్మా...నాకో విషయం వింతగా కనబడుచున్నది...ఇంతకు ముందునుండి మీ చర్యలను గమనిస్తున్న నాకో విషయం అర్థం కాకున్నది.కష్టించి తయారు చేసుకున్న ఆ గోధుమపిండిని వీధులకు ఇరువైపుల పోస్తున్నరేమిటి..?” అని నాకు కలిగిన అనుమానాన్ని తీర్చుకునేందుకు అడగగా ఊరిలో కలరా జాడ్యం ఊరంతా వ్యాపించి ఉన్నదనీ,దానిని శాంతింజేయుటకు బాబా ఉపయోగించిన సాధనమనీ,అప్పుడు విసరినవి గోధుమలు కావనీ,కలరా జాడ్యమును విసరి ఊరిపొలిమరలకు అవతలపోయించెననీ చెప్పిరి.అంతట గ్రామమున కలరా జాడ్యం నుంచి విముక్తి కలిగించితిరనీ విని మరింతగా సంతోషముతో నిండినది.అయినా నా వంటి మూఢమతికి ఈ చర్యఅంతరార్ధం తెలియక అంతా అగమ్యగోచరంగా అర్ధం కానిదిగా అనిపించింది..ఊరియందు వ్యాపించిన కలరా వ్యాధికి,గోధుమపిండికి గల సంబంధమేమిటి..?దాని వలన వ్యాధి తీవ్రతను ఎలా తగ్గిస్తుంది? ఈ విషయములను తెలుసుకొని హృదయమునందు ఆనందము కలిగించినది.

బాబా...శిరిడి వల్లనే నీ పాదములను సోకక ముందు మా మనస్సులు దేహమూ..చాలా చిక్కులతో కూడిన,సరియైన మార్గంలో జీవించుటకు మరింత కష్టమైపోయింది.కానీ,నీ నామం పలకడం వలన పవిత్రములు అవుతున్నాయి.మెరుగు ఎరుగని ఇనుము లాంటి మా మదిలో పరుశవేది లాంటి నీ నామం సోకగా పసిడి వంటి ఛాయను అందుకున్నట్టు ఉంది.

మాలోనూ కలరాకు మించిన జాడ్యములు కామ,క్రోధ,మధ, లోభ, మోహ ,మాత్సర్యాది అరిషడ్వర్గాలు...ఏ జన్మలోనో మిగులు బడిన పుణ్యపు ఆనవాళ్ళు మిగిలి ఉన్నాయి.దుర్గుణ-సద్గుణముల మధ్య వేరు రేఖను నీ స్వహస్తాలతో గీచి,మాకు అంటియున్న జాఢ్యాలనూ వెడలగోట్టి ఉత్తమ సంస్కారములను కలిగించు సద్గురువు నీవు గాక అన్యులెవరు..?



సద్గురూ...మీ కృపలేక సకలం చదివిన పండితుడైనా పామరుడిచేత, నిరక్షరాస్యుడి చేతనూ పరాభవం పొందును.నీ కృప ఉన్న నిరక్ష్యడైనా,మూగవాడై యున్నా వేదవేదాంగ శాస్త్రసారములను క్షణమున పలికించెడి లీలలు సకల చరాచర సృష్టికి మూలమైన నీవి గాక ద్వితీయులెవ్వరు..?

మా యందు గల వికారములనూ,మా యందున్న చెడు ఆలోచనలను తరిమికొట్టి,మనస్సనే బంజరు భూమిన పడిన ముళ్ళను ఏరివేసి,నీ పాదముల వాలు పువ్వులు పూయించు "లెండి"వనమును జేసి..ఏ క్షణమునా,ఏ స్థితిన మరలి చేరకుండా కలరా జాఢ్యమును పారద్రోలు రీతిన,పిండి క్రింద విసిరి దేహసీమ పొలిమెరలు అవతల చల్లెంచెయ్యు..బాబా నీవే సర్వ సమర్థుడవు.



ఈ విధముగా బాబా సమక్షమున వేడుకొని పరమ శాంతిని అనుభవించుచున్నాను.అయినా దీని వెనుక ఏదియో వేదాంత సారము దాగియండును.అడిగి తెలుసుకోవలెనన్న కోరికతో మనస్సు ఉవ్విళ్ళూరుతున్నది.

"అయ్యా...!నాకో విషయం చెప్పండి.బాబా ఈ తిరుగలిని విసురుటకు వేదాంత తత్వము ఏదైనా నిక్షిప్తమై ఉన్నదా...?"పక్కన నిబడి పరమానందమున గమనిస్తున్న శిరిడి వాసుడిని అడిగాను.ఈతను ఎంత భాగ్యము చేసుకొనెనో..ప్రతి క్షణం బాబా సన్నిధిన గడుపు భ్యావంతుడై యుండెను కదా...

"మీరు...ఈ విషయమును గురించి నన్ను అడిగినా..నేను సమాధానము ఇచ్చుచున్నా,బాబా సంకల్పమే తప్ప వేరొకటి కాదు..తిరుగలి యెక్క క్రింద ఉన్న రాయి కర్మ.మీద ఉన్న రాయి భక్తి,చేతితో పట్టుకొని ఉన్న పిడి జ్ఞానము...కాగా కర్మను స్థిరపరచి భక్తి ని జ్ఞానము అనే పిడిని పట్టువదలక గట్టిగా పట్టుకొని జీవిత కాలచక్రమును కొనసాగిస్తే...జ్ఞానము లేక ఆత్మలో నిక్షిప్తమైయున్న దైవస్వరూపమును కనుగొనెదవు.అహంకారమును పిండిచేసివేయ వలెననీ, తెలియజేయును...ఈ విషయమును ప్రస్తావించు సందర్భములోనే నాకు కబీరు కధ ఒక్కటి జ్ఞప్తికి వచ్చినది.

ఒక్కనాడు ఒక స్త్రీ తిరుగలిలో ధాన్యమును వేసి విసరుచున్న దృశ్యమును చూసి కబీరు ఏడ్వసాగెను.నాపతి నిరంజనుడను సాధువు ఆ సమయంలో కబీరును కారణం అడగగా...“నేను ఆ ధాన్యం వలెనె విసరబడెదను కదా..అని బదులివ్వగా దానికి నిపతి నిరంజనుడు నవ్వి...“భయంలేదు..!జ్ఞానమను తిరుగలిపిడిని గట్టిగా పట్టుకో..దానిపైనే ఆత్మను కేంద్రీకరించి నీ అంతరాత్మను అంతర్ముఖంగా మరలనివ్వు.నీవు తప్పర రక్షించబడెదవు అని సమాధానమును ఇచ్చెను”.

అంతట అక్కడ సెలవు తీసుకున్న నాకు ఇంతటి నిగూడార్ధమును కలిగి ఉన్న బాబా చరితను గ్రంధరూపమున,లీలలను,సేకరించి వ్రాయువలెనని ప్రేరేపింపబడితిని.అటు తరువాత బాబా అనుమతి అంగీకారము,సంపూర్ణ కృపాకటాక్షముల వలననే నా వంటి అల్పునకు ఇట్టి మహత్కార్యం సాధ్యమయ్యెను.

ఈ విధంగా మొదటి దర్శణముతోనే ప్రేరేపింపబడిన హేమాద్రి పంత్ తన గ్రంధ రచనకు గల కారణమును మొదటి అధ్యాయమున కీర్తించి..ఉత్తమ సంస్కారముల వలననే ఈ మహత్కార్యము బాబా కృపతో పొందగలిగితిననీ తెలియపరచెను.

## మొదటి అధ్యాయము సంపూర్ణం

# రెండవ అధ్యాయము ప్రారంభం

## గ్రంథరచనకు ప్రేరణ

"మొదటి అధ్యాయమున గోధుమలు విసిరినట్టు మనలోనిక్షిప్తమై యున్న జాడ్యముల లను తరిమి వేయు వింత చర్యను గురించి తలచితిమి..ఇవేగాక బాబా యొక్క ఇతర చర్యలను గూర్చి అంతరార్థ భవమును గురించి విని మనస్సున సంతోషము కలిగించు లీలామృతము ప్రతి భక్తుని మధిన నిలువాలనీ సంకల్పించిన సంకల్పమూ, సాధనము మొత్తము బాబా లాలయే తప్ప మందమతి అయిన నాకేమి తెలియును...?"అని దాసభక్తి భావము చేత పరవశుడైన హేమాద్రిపంతు సచ్చరిత అవతరణకు గల కారణమును వివరించెను.

కలియుగమున చిల్లర గురువుల మాయాపూరి ధోరణుల మధ్య,ఎదుటివారిలో గల కాఠిణ్యతల చేత విసించ బడిన మనస్సు భారమున పడి యున్నది.ఏ మూలో మిగిలియున్న పుణ్యవశము చేతనో,తల్లిదండ్రుల యొక్క సంస్కార కృప చేతను,పూర్తిగా బాబా కరుణాపూరిత దృష్టి చేతనో అనుగ్రహింపబడితినేమో...అందువలననే సమస్త లోకములను కను సైగలచేత నడిపించగల సద్గురోత్తముడిని,అఖిలచరాచర జగత్తుకూ మూలమైనట్టి అమృత తుల్యమౌ ఆశిర్వచనములు నా పట్ల రక్షణ వలె మిగులగా బాబా పాద కమలముల చెంత నా దృష్టి నిలచినది.నా భక్తి భావమును మరింత సాధనము చేయుచూ పెంచుకొను విధమున ఉపయుక్తముగా కలిగిన ప్రేరణ సంకల్పాలను భావించి ఈ భారము సద్గురువు మీద ఉంచిన నేను నిమిత్తమాత్రుడనే.

## హేమాద్రిపంత్ రచనకు సద్గురు అభయం

నా యందు కలిగిన ఈ ప్రేరణ బాబా కల్పించిన దయ చేతనే సంభవించినది.కానీ ఇంతటి మహా కార్యమును నిర్వహించుటకు నా వంటి అసమర్ధుడు తగునా...నా మనస్సున ఏమి దాగి ఉన్నదో కూడా విశ్లేషించుకో లేని నేను..నా సన్నిహితుల చరిత్రయే సరియైన దారిన వివరించు జ్ఞానము లేని వాడిని...యోగీశ్వరులకు పరమగురువైన శ్రీ సాయి నాధుని చరిత్రను వ్రాయుట నా వల్ల అవుతుందా..?వేదములు,ఆది శేషుడు సైతం తరాలగా స్తుతులు చేసినా తరుగని జ్ఞానరాశిని ఓ చిన్న గడ్డి పరక వివరించబూనే ధైర్యము లాంటిదే.సప్త సముద్రముల యందున్న నీటిని కొలవ వచ్చు అవకాశమూ చిక్కిన ఆకాశమును కూడా గుడ్డలో బంధించి మూటకట్టవచ్చు.

కానీ,ఆ శిరిడి సాయినాధుని మృధుమధుర చరిత్రనువ్రాయనేనెంత వాడను..?అయినా

నాకు ఈ చింత ఏల..?సంకల్పము చేసుకున్న సద్గురుడే నా యందుండి సాధించుకుంటారు.నేను పరికరికరము వలె నిమిత్తమాత్రుడను.

## గ్రంధరచనకు ప్రేరణ



పరమ పవిత్రమైనట్టి ఆ ద్వారకామాయిన బాబా ధుని ముందు కూర్చొని నిర్మలమైన వదనము చేత సైగల చేయుచూ దర్శింప వచ్చిన భక్తుల విశేషించుచూ..ఉన్న క్షణం బాబాతో అనుమతి తీసుకోవాలని అనుకున్నా నాకు ఎందుకనో ధైర్యం చిక్కలేదు..“ఈ విషమమై బాబా అనుమతిని మాధవరావు దేశ్ పాండే (శ్యామా)గారి చేత అనుమతిని కోరదలిచాను.”

ఈ ఆలోచనల్లో ఉన్న నన్ను“అన్నాసాహెబ్ గారు బాగున్నారా..?”చెదరని చిరునవ్వుతో శ్యామా గారు..అడగడంతో విషయమును వివరించి అనుమతిని బాబా వద్దనుండి కోరవలసిందనీ చెప్పి సెలవు తీసుకోబోయాను.అంతలో శ్యామా గారు చిరునవ్వుతో,మనస్సున సంతోషయాతిషయాలతో ఉత్సాహంతో ...“ఈ విషయం చాలా ఉత్తమమైనది..మంచిపని సంకల్పించినప్పుడు ఆలస్యం ఎందుకు ఇప్పుడే బాబా వద్ద విషయం వివరించి నీ తరుపున నేను అనుమతి పొందుతాననీ” చెప్పి,శ్యామా బాబా చెంతజేరి తల్లిని చేరిన బిడ్డగ్రోలే మాతృప్రేమ చొరవచేత విషయం వివరించ సాగాడు.

“బాబా...ఈ అన్నా సాహెబ్ మీ జీవిత చరిత్రమును వ్రాయ కాంక్షించుచున్నాడు.భిక్షాటన చేయు నా చరిత్రను వ్రాయపని ఏమి ఉన్నదనీ

అనవద్దు.మీరు సమ్మతిని తెలియజేసిన వారు వ్రాసెదరు లేకున్నా మీ కృపయె దానిని సిద్ధింపజేయును.మీ యొక్క ఆదేశము లేనిదే జయప్రదంగా సాగదు.మీ అనుమతిని ఆశిర్వాదమును కోరుతున్నాడు..అదే మా అందరి కోరిక.బాబా తప్పక ఈ విషయమున అనుమతి తెలుపవలసినదే..''అమ్మ ఆప్యాయత పొందుటకు అర్హత కన్నా, ప్రేమాదరాల అలకలే దాన్ని రెట్టింపుజేస్తుంది.

బాబా ఆ మాటలు వినినంతనే నా సమర్థతను ఏ మాత్రం ఆలోచించకుండానే మహామహిమాన్విత ఊది ప్రసాదమును నాకు పెట్టి ఆశీర్వదించి,ఆమోదమును తెలిపి సంతోషమును కలిగించాడు.ఆ తరువాత బాబా ఇలా చెప్పెను.''కథను,భక్తుల అనుభవాలను ఒక్క చోట చేర్చుకొ..అక్కడక్కడా కొన్ని విషయాలను టూకీగా వ్రాయుము.నా సహాయమును కోరిన సహాయము అందించెదను.నువ్వు మరొక విషయము గుర్తుయందు ఉంచుకొనుము..కారణమాతృడివైన నీవె నేనుగా నాజీవిత చరిత్రను నేనే వ్రాసి,తద్వారా నా భక్తుల కోరికలు నెరవేర్చెదను.నీలోగల అహంకార భావమును అంతటిని నా పాదాల యందు ఉంచవలెను.ఎవరైతే వారి జీవితమున ఇలా చేయుదురో వారికి మిక్కిలి సహాయపడెదను.నా కథలను,బోధనలను విని మననము చేయునపుడు వారి భక్తివిశ్వాసాలు దృఢమవును.నీవు తోచిన దానినే నిర్ధారణ చేసి వ్రాయకు,ఇతరుల అభిప్రాయములను కొట్టివేయుటకు ప్రయత్నించకు.
ఏ విషయము పైన అయిన కీడు మేలును వివాదము చేయకు..''అని అమృతమయములైన వాక్యముల చేత అనుమతి తెలిపెను.

బాబా చరిత్రము నందు ప్రతీ వాక్యమూ వేద ప్రమాణములే.మానవునిలో అహంకారపు మాయపొరలను కమ్మిపోవుట వల్ల నిజమును చూడలేకున్నాడు. ఎలాగంటే మసిపారిన అద్దం ఏది సామాన్యంగా ప్రతిబింబించదు.అయినంత మాత్రాన ఆ అద్దం ముందు ఏమి లేనట్టు కాదు కదా...అది కనిపించాలంటే అద్దం పై పట్టిన మసిని తొలగిస్తే వెంటనే ప్రతిబింబం కనిపిస్తుంది.

బాబా... మా మనస్సున వ్యాపించి ఉన్న కుసంస్కారాలు ఏళ్ళ తలరబడి మసి పట్టిన అద్దంలా మార్చాయి.మీ అనుగ్రహం మాపై సదా వర్షించి ఉండునట్లు చూచుచూ...మీ అమృతమయమైన దివ్య భాషణముల చేత సదా మా వెంటుండి..మమ్ము దారి మరలించు ఏ ఆలోచన మమ్ము చేరకుండా కాపాడవలసింది.మాకు మీ యందు కలిగిన చొరవ చేత ఏ క్షణమైన అహంకారము

తలెత్తి అతిశయించిన గుర్తులున్న మమ్ము సరిదిద్దు కాచు గురువు నీవు గాక మరియెవ్వరు..?

ప్రతి తల్లి తన అనురాగము చేత తన పిల్లలు సంతోషముగా ఉండునట్టు సదా ఆలోచించెను.ఆటలాడు సమయమున గోరుముద్దలు పెట్ట వేళాయెననీ పిలచిన ఆ క్షణం...మట్టితో కూడిన చేతులతో వచ్చిన,ఆటవస్తువులు లాగివేసిన అది మన మేలు కోరి మన కడుపునింపవలెనన్న దృష్టి చేతనే కదా...అలాగనే నాకు సరియైన మార్గము తెలియక నీ ముందు అజ్ఞానము చేత మితి మీరిన కోరికలు ఏకరువు పెట్టినా...మాకు మేలు చేయునవే చేయుచున్న విషయము కానక నిష్టూరములాడి ఉంటే తల్లి వలె నన్ను తెలియక చెసినదిగా..మన్నించు.ఏ క్షణం మాకు ఏ విధమైన మలుపులు మాకు అవసరమో వేలుపట్టి నడిపించి దుష్ట భావనలనుండి రక్షణ కల్పించు తండ్రివి నీవే..

## అన్నాసాహెబ్ కు హేమాద్రిపంత్‌గా బిరుదు వెనుక...?

"ఎలా ఉన్నావు మిత్రమా...?"కాకాసాహెబ్ దీక్షిత్,నానాసాహెబ్ చాందోల్కర్‌లు ప్రాణ స్నేహితుడైన అన్నాసాహెబ్‌ను పలకరించి,పక్కన కూర్చొండిపోయారు."దీక్షిత్,నేను మొన్ననె శిరిడి వెళ్ళి వచ్చాను.ఆ క్షణం నా మనసున గురురూపం మరింత ముద్రించుకు పోయిందనుకో..."చాందోల్కర్ తన శిరిడి ప్రయాణాన్ని గురించి మాటల్లో పడ్డారు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2492**

* * *